క్లుప్తంగా

ఆదిత్యుని సన్నిధిలో ఎన్నికల పరిశీలకులు



హనీష్‌కు జ్ఞాపిక అందజేస్తున్న కృష్ణమాచార్యులు

అరసవల్లి: ప్రత్యక్ష దైవం అరసవల్లి సూర్యనారాయణ స్వామిని విజయనగరం జిల్లా జనరల్ ఎన్నికల పరిశీలకులు హనీష్ ఛబ్రా శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులు, అర్చకులు గౌరవ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. ప్రధానార్చకులు ఇప్పిలి శంకర శర్మ ఆధ్వర్యంలో గోత్రనామాలతో పూజలు చేసి ఆలయ విశిష్టతను వివరించారు. ఈయన వెంట శ్రీకాకుళం తహశీల్దార్ తదితరులున్నారు. ఎన్ఎస్‌టీఎల్ మాజీ డైరెక్టర్ నందగోపాలన్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వీరికి కూడా ప్రత్యేక దర్శనాలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వైఎస్సార్ సీపీతోనే మైనారిటీలకు న్యాయం



ముస్లింలతో ఎమ్మెల్యే కిరణ్

రణస్థలం: ముస్లింల సమస్యలు పరిష్కరించేందుకు వైఎస్సార్‌సీపీ అడుగులు వేస్తోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముస్లింలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనారిటీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

మంత్రిని కలిసిన తెలగ కులస్తులు



మంత్రి ధర్మాన ప్రసాదరావుతో తెలగ కులస్తులు

శ్రీకాకుళం రూరల్: మంత్రి ధర్మాన ప్రసాదరావును శుక్రవారం పెదపాడులోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం తెలగ సంక్షేమ సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్సార్ సీపీ గెలుపునకు కృషి చేస్తామన్నారు.

విజేతలకు బహుమతులు



బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

శ్రీకాకుళం అర్బన్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఈశ్వర్ ఆర్ట్స్ అండ్ డిజిటల్స్ ఆరోహి కళా క్షేత్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఓటు ఆవశ్యకతపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. డ్రాయింగ్ టీచర్ సోడవరం ఈశ్వరరావు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. శాంతినికేతన్ జూనియర్ కళాశాల డైరెక్టర్ సురంగి మోహనరావు, విశ్రాంత డీఈవో బలివాడ మల్లేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుర్రి కుమార్‌రాజు, ఉప గ్రంథాలయ అధికారి వి.శంకరరావు తదితరులు విచ్చేసి విజేతలకు అభినందనలు తెలిపారు.

హయాతినగరంలో సామూహిక వ్రతాలు




వ్రతాలు చేస్తున్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని హయాతినగరంలో షిరిడీసాయి బాబా ఆలయ 15వ వార్షికోత్సవం సందర్భంగా సామూహిక సాయి సత్యవ్రతాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. అర్చకులు బొంతా లోకేష్ శర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకాలు, రుద్రాభిషేకాలు, మహాన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కిల్లాన మోహనరావు, మాధవరావు, ఫల్గుణరావు, భోజ్‌కుమార్, శ్రీనివాసరావు, దిలీప్, డాక్టర్ శివకుమార్, రూప, కమిటీ కో–ఆర్డినేటర్ చిన్ని అప్పలరాజు, మీసాల శశిభూషణరావు పాల్గొన్నారు.

95 మద్యం బాటిళ్ల స్వాధీనం

శ్రీకాకుళం క్రైమ్: నగరంలోని ఇలిసిపురానికి చెందిన ఇంజరాపు రవిమాకుర్ అనే వ్యక్తి 95 మద్యం బాటిళ్లతో పట్టుబడినట్లు రెండో పట్టణ సీఐ ఉమామహేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అక్కడక్కడా కొనుగోలు చేసి ఇలిసిపురం సమీపంలోకి వచ్చేసరికి ముందస్తు సమాచారంతో మాటువేసిన సీఐ, తన బృందంతో కలిసి అదుపులోకి తీసుకున్నారు. మద్యం సీసాలను సీజ్ చేశారు.

విజ్ఞతతో .. ఓటు వేయండి



- టీడీపీ మేనిఫెస్టో బూటకం
- నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తా
- 'సాక్షి'తో వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం నియోజకవర్గ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాల్సిన సమయం వచ్చిందని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. వైఎస్సార్ సీపీ ఐదేళ్ల పాలన, మేనిఫెస్టో తదితర అంశాలపై శుక్రవారం 'సాక్షి' నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడారు.

-శ్రీకాకుళం

ప్రశ్న: వైఎస్సార్ సీపీ ఐదేళ్ల పాలనపై మీ అభిప్రాయం?

జవాబు: ఐదేళ్ల పాలన అనేకంటే మూడేళ్లు అనటం సరైనది. జగన్‌మోహన్ రెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తక్కువ కాలంలోనే కరోనా వ్యాధి దేశాన్ని కుదిపేసింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా వ్యాధి అదుపునకు కూడా రూ.వేల కోట్లు ఖర్చు చేశారు. ఓ పక్క సంక్షేమ పథకాలు అమలు చేస్తునే మరోవైపు అభివృద్ధి పనులు చేపట్టారు.

ప్రశ్న: సంక్షేమ పథకాలపై మీ స్పందన?

జవాబు: విద్య, వైద్యరంగాలకు పెద్దపీట వేశాం. పేదలకు ఇచ్చే పింఛన్ డబ్బులు రూ.2 వేల నుంచి రూ.3వేల వరకు పెంచాం. అన్నదాతలకు క్రమం తప్పకుండా రైతుభరోసా అందించాం. ఆటో డ్రైవర్లు, టైలర్లు, నేతన్నలు, మత్స్యకారులు... ఇలా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు నిరాటంకంగా అమలు చేశాం. అన్ని కులాల అభివృద్ధికి సంక్షేమ కార్పొరేషన్లను ఏర్పాటు చేశాం.

ప్రశ్న: యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు ఎలా?

జవాబు: రాష్ట్ర వ్యాప్తంగా పోర్టులు నిర్మాణం జరుగుతున్నాయి. ఇండ్రస్ట్రీయల్ పార్కులు, కోస్టల్ క్యారిడార్లు పనులు సైతం శరవేగంగా జరుగుతున్నాయి. ఇవి పూర్తయితే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించటంతో పాటు రాష్ట్ర ఆదాయం పెరుగుతుంది. వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి.

ప్రశ్న: టీడీపీ మేనిఫెస్టోపై మీ అభిప్రాయం?

జవాబు: టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో రూ.1.5 లక్షల కోట్ల ఖర్చుతో సంక్షేమ పథకాలు అమలు చేస్తామనడం ప్రజలకు మోసం చేయటమే. రాష్ట్ర ఆదాయం రూ.90 వేల కోట్లు అయితే రూ.1.5 లక్షల కోట్లతో సంక్షేమ పథకాలు.. దీనికి అదనంగా జీత భత్యాలు, ఇతర ఖర్చులు ఏ విధంగా చెల్లిస్తారో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజలకు చెప్పాలి. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రూ.75 వేల కోట్లతో సంక్షేమ, ఉపాధి పథకాలు అమలు చేస్తుంటే రాష్ట్రాన్ని దివాలా తీస్తున్నారని, రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని చెప్పిన చంద్రబాబు చెప్పారు. ఇప్పుడు దానికి రెండింతలతో పథకాలను అమలు చేస్తామని చెప్పటం ప్రజలకు మోసం చేయటమే.

ప్రశ్న: ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై మీ స్పందన?

జవాబు: ల్యాండ్ టైటిలింగ్ యాక్టుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వమే తెచ్చింది. కూటమిలో ఉన్న బీజేపీతో ఆ చట్టం సరైనది కాదని, ప్రజల ఆస్తులకు అభద్రత కలుగుతుందని బహిరంగ ప్రకటన చేయించగలరా? టీడీపీ మ్యానిఫెస్టోలను బీజేపీ కూడా నమ్మడం లేదు. అందుకే మేనిఫెస్టోలపై బీజేపీ గుర్తు, నాయకుల ఫొటోలు వద్దన్నారు. ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి అధికారంలోని రావాలని చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వాటిని నమ్మే స్థితిలో ప్రజలు లేరు.

ప్రశ్న: ఓటర్లకు మీరిచ్చే సందేశం?

జవాబు: ఐదేళ్లలో మీకు మంచి జరిగి ఉంటే ఓటు వేయాలని సీఎం జగన్ ధైర్యంగా అడుగుతున్నారు. ఈ ధైర్యం వెనుక నిజాయితీ, చిత్తశుద్ధిని గుర్తించి ఓటు వేసేముందు ఆలోచించాలి. సంక్షేమం కొనసాగేలా ప్రతిఒక్కరూ అండగా నిలవాలి. 2004లో మొదటిసారి శ్రీకాకుళం నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచాను. ఇక్కడి ప్రజల ఆదరాభిమానాలతో 2009, 2019 ఎన్నికల్లోను విజయం సాధించాను. అనేక అభివృద్ధి పనులు చేశాను. మరోసారి అవకాశం కల్పిస్తే శ్రీకాకుళం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాను.

వైఎస్సార్‌సీపీకే పట్టంకట్టండి



ఎచ్చెర్ల క్యాంపస్: అల్లినగరంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

- టీడీపీ మేనిఫెస్టోను నమ్మవద్దు
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కిరణ్



కొయ్యాం ప్రచారంలో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పేద ప్రజలకు మేలు చేసేపార్టీ వైఎస్సార్ సీపీకే ఓటెయ్యాలని ఎచ్చెర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గొర్లె కిరణ్‌కుమార్ కోరారు. మండలంలోని అల్లినగరం, ధర్మవరం, కొయ్యాం గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో గడప గడపకు సంక్షేమం చేరిందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హులందరి ఇళ్లకు ప్రభుత్వ పథకాలు చేర్చిన ఘనత వైఎస్సార్ సీపీకే దక్కుతుందన్నారు. టీడీపీ మేనిఫెస్టో బూటకమని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ, రాష్ట్ర ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షురాలు బల్లాడ హేమమాలినీరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షులు సనపల నారాయణరావు, మాజీ ఎంపీపీ బల్లాడ జనార్దనరెడ్డి, సర్పంచ్‌లు తిగుటి మణి, జీరు వెంకటమ్మ, అల్లు కన్నప్పడు, ఎంపీటీసీలు మాడుగుల స్వాతి, బగ్గు రాజారావు, మజ్జి సుధారాణి, నాయకులు మాడుగుల మురళీధర్‌బాబా, ఎన్ని ధనుంజయ్, జీరు రామారావు, ఎండ రాంబాబు, అల్లు సూర్యనారాయణ, తిగుటి రమణబాబు, కూనపు నర్సింగరావు పాల్గొన్నారు.



జి.సిగడాం: చంద్రయ్యపేటలో ఎమ్మెల్యేకు తిలకం దిద్దుతున్న మహిళలు



జి.సిగడాం: బాతువలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

జి.సిగడాం: పెత్తందారుల వైపు చంద్రబాబు ఉంటే, బడుగు బలహీన వర్గాలవైపు జగనన్న ఉన్నారని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం జి.సిగడాం మండలం దేవరవలస, మంగమ్మపేట, వెలగాడ, చంద్రయ్యపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబుకు ఓటు వేస్తే ప్రజలకు సంక్షేమ పథకాలు నిలుపుదల చేస్తారన్నారు. ఇదే ఓటు జగనన్నకు వేస్తే ఇంటింటికి సంక్షేమ ఫలాలు చేరుతాయన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, బెల్లాన చంద్రశేఖర్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బొల్లా లక్ష్మి భవాని, ఎంపీటీసీలు పట్నాన శాంతి, తిరుమరెడ్డి విజయలక్ష్మి, మండల రిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ కాయల రమణ, ఎన్నికల ఇన్‌చార్జి బూరాడ చిన్నారావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎన్ని ధనుంజయరావు, మండల బూత్ కన్వీనర్ ఆబోతుల జగన్నాథం, జిల్లా సెంట్రల్ బ్యాంకు మాజీ డైరెక్టర్ తిరుమరెడ్డి గౌరీశంకరరావు, బొల్లా జనార్దనరావు, బాలి అప్పలసూరి, తిరుమరెడ్డి లక్ష్మణరావు, జక్కంపూడి దాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని బెల్లాన శ్రీదేవి, గొర్లె పరిమళ పిలుపునిచ్చారు. అజ్జరాంలో వైఎస్సార్ సీపీ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రణస్థలం ఎంపీపీ రజిని, సర్పంచ్ సుగ్గు స్రవంతి, ఎంపీటీసీ బోర గోవింద తదితరులు పాల్గొన్నారు.



జి.సిడాం: టీడీవలసలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



అజ్జరాంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న శ్రీదేవి, పరిమళ, రజిని

బూటకపు హామీలతో మోసపోవద్దు

- అసత్య ప్రచారాలతో ఓట్లు దండుకోవాలనేది టీడీపీ కుట్ర
- వైఎస్సార్‌సీపీనే గెలిపించండి
- ఎన్నికల ప్రచారంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు



శ్రీకూర్మంలో ప్రచారంలో పాల్గొన్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ)/గార: 'ఈనాడు పేపర్‌లో ఫుల్‌పేజీలో చంద్రబాబు ఓ పెద్ద ప్రకటన ఇచ్చారు. అందులో ప్రజల భూములు జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటారట. మీ భూమి మీది కాదని..మీ దస్తావేజు మీకివ్వరని సొల్లుకబుర్లు చెబుతూ ప్రజలకు తప్పుడు సమాచారాన్నిచ్చి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారు' అంటూ రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి, శ్రీకాకుళం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ధర్మాన ప్రసాదరావు మండిపడ్డారు. సీఎం కుర్చీ కావాలనే ఆశతో అమలుచేయలేని హామీలివ్వడం.. ప్రజలకు తమ భూములపై భయాందోళన కలిగించే రాతలు రాయించడం వంటివి చేస్తున్నారని ధ్వజమెత్తారు. వీటిని నమ్మే స్థితిలో ప్రజలు లేరని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాకుళం నగరంలో కృష్ణాపార్కు, చౌదరి సత్యనారాయణ కాలనీ, ఏపీ హెచ్‌బీ కాలనీ తదితర ప్రాంతాలలో రోడ్ షో నిర్వహించారు.

ఈ సందర్భంగా ధర్మాన మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం పౌరుల ఆస్తులు లాక్కునే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. సీఎం హోదాలో జగన్‌మోహన్ రెడ్డే కాదు, ప్రధాన మంత్రిగా మోదీ గానీ, రాష్ట్రపతి కూడా తీసుకోలేరని చెప్పారు. ఎవరి భూమి అయినా రాష్ట్ర ప్రభుత్వానికి గానీ, కేంద్రం ప్రభుత్వానికి గానీ అవసరమొస్తే ఆ భూమి తీసుకునేందుకు పార్లమెంట్ తీసుకొచ్చిన 2013 భూసేకరణ చట్టం పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అయినా చంద్రబాబు తనకు చెందిన పత్రికల్లో అదే పనిగా అబద్ధపు ప్రచారం సాగిస్తున్నారని దుయ్యబట్టారు. భయపెట్టి జనం దగ్గర నుంచి ఓట్లు దండుకోవాలని అబద్ధపు రాతలు, అసత్యపు కథనాలు రాయిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ పార్టీలంటే సామాజిక, ప్రజా చైతన్యం కోసం పనిచేయాలే తప్ప వ్యక్తిగత స్వార్థాలకు వాడుకోకూడదన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు భూములు పంచినవారే తప్ప ఏ ఒక్కరి వద్దా భూములు తీసుకునే ఆలోచన లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, పొన్నాడ రుషి, రుప్ప శేషగిరి, జె.ఎం.శ్రీనివాస్, గన్నిరాజు, గుంట జ్యోతి, గద్దిబోయిన కృష్ణ యాదవ్, అంధవరపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికం..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలుచేశామని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు అన్నారు. గార మండలం అంపోలు పంచాయతీ లింగాలవలసలో ఉపాధి హామీ వేతనదారులతో మాట్లాడారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, సర్పంచ్ జయరాం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు



శ్రీకూర్మంలో భారీ రోడ్‌షో



శ్రీకూర్మంలో మంత్రి ధర్మానకు మద్దతు తెలుపుతున్న జిల్లా న్యాయవాదులు



అంబటివానిపేటలో వైఎస్సార్ సీపీ శ్రేణుల ఇంటింటా ప్రచారం



లింగాలవలసలో ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

స్వేచ్ఛగా ఓటు వేయాలి



అజ్జరాంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జేఆర్‌పురం సీఐ జి.రామచంద్రరావు అన్నారు. అజ్జరాంలో శుక్రవారం కవాతు నిర్వహించారు. ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై ఎస్.చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

పేదల జీవితాలతో కూటమి చెలగాటం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

జి.సిగడాం: పేదల జీవితాలతో తెలుగుదేశం, జనసేన, బీజేపీ ముఠా చెలగాటం ఆడుతోందని, ప్రభుత్వం నుంచి లబ్ధిదారులకు వైఎస్సార్ చేయూత వంటి డీబీటీ పథకాలు అందకుండా అడ్డుకుంటోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ధ్వజమెత్తారు. శుక్రవారం వెలగాడ పంచాయతీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలోనూ పేదలకు ఇళ్ల పట్టాలు అందకుండా కోర్టుల్లో కేసు వేశారని గుర్తు చేశారు. పేదలకు మేలు జరగకుండా చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో కూటమికి ఓటమి ఖాయమన్నారు. సమావేశంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ కాయల రమణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎన్ని ధనుంజయరావు, రాష్ట్ర డైరెక్టర్ కె.వి.సత్యనారాయణ, డీసీఎంఎస్ డైరెక్టర్ నక్క ప్రసాదరావు, లావేరు పీఏసీఎస్ చైర్మన్ బూరాడ చిన్నారావు, తిరుమరెడ్డి గౌరీశంకరరావు, మండల బూత్ కన్వీనర్ ఆబోతుల జగన్నాథం పాల్గొన్నారు.

జిల్లా స్థాయి చెస్ పోటీలు రేపు

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లా స్థాయి సీనియర్స్ పురుషులు, మహిళల చెస్ ఎంపిక పోటీలు ఈనెల 12వ తేదీన జరగనున్నాయని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు బగాది కిశోర్ తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని నానుబాల వీధిలో ఉన్న చెస్ శిక్షణ కేంద్రంలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ఈ పోటీలు మొదలవుతాయని కార్యదర్శి సనపల భీమారావు వెల్లడించారు. రూ.200 ప్రవేశ రుసుం చెల్లించాలని, మరిన్ని వివరాలకు 9491802386 నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పందుంపుల్ల(పెద్ద మార్కెట్‌కు వెళ్లేదారి) కూడలి వద్ద శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని దాతల సహకారంతో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు మిమిక్రీ శ్రీనివాస్ తెలిపారు.

ఇంటెలెక్చువల్ ఫోరం జోనల్, జిల్లా కార్యవర్గాల ఎన్నిక



ఫోరం సభ్యులుగా ఎన్నికైన అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: విద్య, యువశక్తి నిర్మాణం, సమాజ సేవ, జాతీయ సమైక్యత తదితర ఆశయాలతో ఏపీ ఇంటెలెక్చువల్ ఫోరం శుక్రవారం శ్రీకాకుళం న్యూకాలనీలోని అపెక్స్ విల్లాస్‌లో ఏర్పాటు చేశారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో ఉత్తరాంధ్ర జోనల్ కమిటీ, శ్రీకాకుళం జిల్లా కమిటీ కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జోనల్ అధ్యక్షులుగా విశ్రాంత సెట్‌శ్రీ సీఈవో సురంగి మోహనరావు, ప్రధాన కార్యదర్శిగా కోనె శ్రీధర్, మరో 10 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ అధ్యక్షునిగా విశ్రాంత డీఈవో బలివాడ మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా సీనియర్ నటులు పొట్నూరు వెంకటరావు, సహాధ్యక్షులుగా పూడి జనార్దనరావు, ఉపాధ్యక్షులుగా దొంతం పార్వతీశం, మంగిపూడి శ్రీనివాసరావు, కోశాధికారిగా వజ్రాల భగత్, కార్యవర్గ సభ్యులుగా యు.నాగేశ్వరరావు, ఆర్.వి.రమణమూర్తి, వాండ్రంగి కొండలరావు, ఎం.వి.మల్లేశ్వరరావు, బస్వా జగన్నాథరావు, ఉదయభాస్కర్ తదితరులు ఎంపికయ్యారు.

ఘనంగా చందనోత్సవం



శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని మెుండేటివీధిలో లక్ష్మీ గణపతి ఆలయంలో శుక్రవారం అక్షయ తృతీయ సందర్భంగా స్వామివారికి చందనోత్సవం నిర్వహించారు. అర్చకులు, షిరిడీసాయి సేవా సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి చందనం పూత వేశారు.

చిన్నారులకు డ్రాయింగ్ పోటీలు



పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

శ్రీకాకుళం కల్చరల్: కలెక్టర్ బంగ్లా ఎదురుగా చిల్డ్రన్స్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిబిరంలో భాగంగా శుక్రవారం చిన్నారులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ర్వాహకులు లోకనాథం నందికేశ్వరరావు, బీఎంఎస్ పట్నాయక్, దుర్గా ప్రసాద్, పాల్గొన్నారు.

